క్లుప్తంగా

ఐదేళ్ల సమయం సరికాదు

వైరా: మహిళా రిజర్వేషన్ అమలుకు ఐదేళ్ల సమయం ఇవ్వడం సరికాదని వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో నిర్వహించిన సెమినార్‌లో ఆమె మాట్లాడుతూ.. 1996 నుంచి చట్ట సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ప్రయత్నాలు చేయగా 2023 వరకు పట్టిందన్నారు. ఆమోదం పొందిన తర్వాత వచ్చే ఎన్నికల్లో అంటే ఐదేళ్ల తర్వాత బిల్లు అమలు చేయాలని నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. దేశంలో మహిళల భద్రత రోజు రోజుకూ తగ్గి పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంతు రాంబాబు, తోట నాగేశ్వరరావు, మందడపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

'ఐద్వా' ఆధ్వర్యంలో జీపుజాతా



ముదిగొండలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

ముదిగొండ: మహిళా బిల్లును తక్షణమే అమలు చేయాలని కోరుతూ మహిళలకు రక్షణ కల్పించాలని, మణిపూర్‌లో మహిళలపై జరిగిన ఘటనకు నిరసనగా ముదిగొండలో ఆదివారం రాత్రి ఐద్వా ఆధ్వర్యంలో జీపుజాతా కార్యక్రమం నిర్వహించారు. నిరసన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు బగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, మహిళా జిల్లా కార్యవర్గ సభ్యురాలు అప్రోజ్‌షమీనా, బండి పద్మ, పయ్యావుల ప్రభావతి, ఎంపీటీసీ కోలేటి అరుణ, మండల అధ్యక్షురాలు మందరపు పద్మ, అజిత, బేగం పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్ పర్యటన



వల్లబిలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి, నివాళులు అర్పిస్తున్న కమల్‌రాజ్

ముదిగొండ: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ పర్యటించారు. మండలంలోని వల్లబిలో నూతనంగా నిర్మించిన ఆర్‌సీఎం చర్చిని ప్రారంభించారు. అనంతరం సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జెడ్పీటీసీ సభ్యుడు పసుపులేటి దుర్గ, సర్పంచ్ పోట్ల కృష్ణకుమారి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పోట్ల ప్రసాద్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పాత దుస్తులు వితరణ



కొండయ్యకు దుస్తులు అందజేస్తున్న దాతలు

మధిర: పట్టణంలో ఆజాద్ రోడ్డులో ప్రముఖ సామాజిక సేవకుడు (లంకా సేవా ఫౌండేషన్ నిర్వాహకుడు) లంకా కొండయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంక్‌కు ఆదివారం పలువురు దాతలు పాత దుస్తులను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ.. అనేకమంది గృహాల్లో అవసరానికి మించి దుస్తులు ఉంటాయన్నారు. వాటిని సేకరించి మహాత్మాగాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంకు ద్వారా పేదలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనేకమంది అందిచిన పాత దుస్తులను నిరుపేద కుటుంబాలకు అందించడం జరుగుతుందన్నారు. మానవ సేవే.. మాధవ సేవ అని ప్రతి ఒక్కరు బావించి తమ ఇంట్లో అదనంగా, ఉపయోగించని దుస్తులను ఓల్డ్ క్లాత్ బ్యాంక్‌కు అందిస్తే అవి మరొకరికి ఉపయోగపడతాయని తెలిపారు.

నాగులవంచలో నిరసన ర్యాలీ

చింతకాని: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ మండలంలోని నాగులవంచ గ్రామంలో ఆదివారం రాత్రి నల్లబ్యాడ్జీలు ధరించి కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు మంకెన రమేష్, ఏఎంసీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం, జిల్లా కార్యదర్శి కేతినేని హరీష్, మండల అధ్యక్షుడు నున్నా తాజుద్దీన్, ఉపాధ్యక్షుడు తేలుకుంట్ల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, సీపీఎం మండల నాయకులు తోటకూరి వెంకటనర్సయ్య, బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఎం పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా

సామూహిక పూజలు.. అన్నదానాలు, నిమజ్జనాలు

మండపాల్లో కొలువుదీరిన గణనాథుడికి ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, భక్తులు హోమం, కుంకుమ పూజలో పాల్గొని దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా అంటూ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం మండపాల వద్ద ఉత్సవ కమిటీల ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి విరాళాలు అందించారు. పలు చోట్ల గణేశ్ నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. - సాక్షి నెట్‌వర్క్



వైరా: పల్లిపాడులో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ జైపాల్



బోనకల్: నిమజ్జనానికి తరలి వెళ్తున్న గణనాథుడు



సత్తుపల్లిరూరల్: కల్పతరురోడ్డు గణపతికి పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మహేశ్



చింతకాని: లచ్చగూడెంలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై రాజేందర్



కల్లూరురూరల్: కప్పలబంధంలో.. ప్రారంభిస్తున్న ఎస్సై రఘు



తల్లాడ: అన్నదానాన్ని ప్రారంభిస్తున్న సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



సత్తుపల్లిటౌన్: 54 రకాల నైవేద్యాలు సమర్పిస్తున్న అవని వెంచర్ ఉత్సవ కమిటీ బాధ్యులు



కారేపల్లిలో..



కల్లూరు: చిన్నారులతో కాంగ్రెస్ నాయకుడు కొండూరు సుధాకర్



వైరారూరల్: తాటిపూడిలో.. సీఐ సాగర్, ఎస్సై ప్రసాద్



కొణిజర్ల: అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ రామారావు



మధిరరూరల్ : మాటూరు పేటలో.. అన్నదానం



ఏన్కూరు: అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై బాదావత్ రవి

లడ్డూ.. రూ.30,116



వేలంలో లడ్డూ దక్కించుకున్న అనీల్‌కుమార్

మధిర: పట్టణంలోని సుందరయ్య నగర్‌లో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఆదివారం లడ్డూ వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.30,116కు బిల్డర్ అనీల్ కుమార్ నెప్రూ దక్కించుకున్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



అంగన్‌వాడీ సమ్మెకు మద్దతు తెలుపుతున్న కొండూరు సుధాకర్

పెనుబల్లి: అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వీయంబంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కల్లూరు రీజియన్ పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కార్యకర్తలకు కేంద్ర ఇస్తున్న రూ.1,500లు కూడా ఇవ్వకుండా వారితో వెట్టి చాకిరి చేపిస్తున్నారని, ఇతర రాష్ట్రాల్లో అంగన్‌వాడీలకు ఇస్తున్న సౌకర్యాలు కూడా మన రాష్ట్రంలో లేవని, అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం ఆగదన్నారు. అదే విధంగా అంగన్‌వాడీల సమ్మెకు కాంగ్రెస్ నాయకుడు కొండూరు సుధాకర్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వడ్లమూడి కృష్ణయ్య, వంగా దామోదర్, వ్య.కా.స రాష్ట్ర నాయకులు జాజిరి శ్రీనివాస్, డీవైఎఫ్ఐ నాయకులు సర్వేశ్వర రావు, అంగన్‌వాడీ సంఘం జిల్లా నాయకురాలు కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే



మాట్లాడుతున్న రాష్ట్ర నాయకుడు రంగారెడ్డి

కారేపల్లి: ప్రజా సమస్యలపై పోరాడేది సీపీఐ మాత్రమేనని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు కెచ్చెల రంగారెడ్డి అన్నారు. కారేపల్లి వైఎస్ఎన్ గార్డెన్‌లో రెండురోజులుగాసీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. ఈ తరగత్తుల్లో ఆదివారం ఆయన పాల్గొని మాట్లాడుతూ.. కేంద్రం అవలవంభిస్తున్న మతతత్వ విధానాలు దేశ సమైక్యతకు విరోధాలుగా మారాయని, మత విద్వేషాలను రెచ్చగొట్టి దేశాన్ని గెలవాలని బీజేపీ చూస్తుందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతుందన్నారు. పాలకుల విధానాలతో దేశం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. ప్రజా ఉద్యమాలతోనే హక్కులను సాధించుకోగలుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, ఎస్‌పీ రాకేష్, పుల్లయ్య, ఆర్.శివలింగం, జి.రామయ్య, కంకణాల అర్జున్‌రావు, వెంకటరెడ్డి, ఝాన్సీ, ఆవుల మంగతాయి, బండెల వెంకయ్య, తేజ్యా నాయక్, రావుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వంతెనపై గోతులు.. యమ డేంజర్

సత్తుపల్లిటౌన్: నిత్యం వేలాది వాహనాలు ప్రయాణించే ఆ వంతెనపై గోతులు ప్రమాదకరంగా మారాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. ఇది సత్తుపల్లి పట్టణానికి ఆనుకొని వెళ్తున్న ఎన్టీఆర్ ప్రత్యామ్నాయ కాలువ వంతెనపై దుస్థితి. ఇటీవల కురిసిన వర్షాలకు వంతెనపై పెద్దపెద్ద గోతులు ఏర్పడి.. శ్లాబ్ చువ్వలు బయటపడ్డాయి. పెచ్చులు.. పెచ్చులుగా వంతెన పైభాగమంతా లేవడంతో ద్విచక్ర వాహనదారులు ఆ గోతులు తప్పించబోయి ప్రమాదాల బారినపడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ కాలువపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.



పెద్దపెద్ద గోతులతో ఎన్టీఆర్ ప్రత్యామ్నాయ కాలువ వంతెన (ఇన్‌సెట్) బయటపడిన చువ్వలు

అటెన్షన్ ప్లీజ్

గుంతను పూడ్చండి మహాప్రభో..



మండలంలోని పలు బీటీ ప్రధాన రహదారులు గుంతలతో అధ్వానంగా ఉన్నాయి. ఆ గుంతల్లో కనీసం ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో మట్టిని కూడా పోయడంలేదు. ఈ గుంతల్లో పడి పలువురు క్షతగాత్రులు అవుతున్నారని.. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకున్న నాథుడేలేడు. ఇప్పటికైనా గుంతలను పూడ్చండి మహాప్రభో అంటూ ప్రయాణికులు వాపోతున్నారు. మండలంలోని వల్లబి, బాణాపురం, అమ్మపేట, చిరుమర్రి, సువర్ణాపురం, న్యూలక్ష్మీపురం, ముదిగొండ ప్రధాన బీటీ రహదారులు చాలా ధ్వంసం అయ్యాయి. హైవే పనులు వల్ల మట్టి, కంకర టిప్పర్లు, ఇసుక ట్రాక్టర్లు, గ్రానైట్ లారీలు, భారీ వాహనాల వల్ల రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. - ముదిగొండ

ప్రశ్నించాల్సిన అధికారి : చంద్రశేఖర్, ఆర్అండ్‌బీ డీఈ, ఖమ్మం
సెల్ నంబర్ : 9440818410

ఆడదూడల జననం

ముదిగొండ: మండలంలోని కమలాపురంలో రైతు ఇలవల వెంకటరెడ్డికి చెందిన నాటు గేదకు లింగనిర్ధారిత వీర్యముతో కృత్రిమ గర్భాధారణ ద్వారా ఆదివారం ఆడదూడలు జన్మించాయి. సాంకేతిక పరిజ్ఞానంతో విస్తరించడంతో ఇటువటి దూడలు జన్మంచిడం చాలా అరుదని పశువైద్యులు పేర్కొన్నారు. గోపాల మిత్ర సూపరవైజర్ జె.శంకరనారాయణ, వి.ఆంజనేయులు కృత్రిమ గర్భదారణ నిర్వహించారు. పాడిపశువులు అంతరించకుండా ఆడదూడలు జన్మించడంతో రైతుల అభివృద్ధికి దోహద పడతాయని తెలియజేశారు. రైతులు కృత్రిమ గర్భాదారణ చేయడంతో జన్మించిన ఆడదూడలను గ్రామంలో రైతులు ప్రత్యక్షంగా వీక్షించారు.

ముగిసిన మండల స్థాయి క్రీడలు



మాట్లాడుతున్న ఎంఈఓ ప్రభాకర్

మధిర: ఆత్కూరు గ్రామ సమీపంలోని శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో మూడు రోజులపాటు జరిగిన మండల స్థాయి క్రీడలు శనివారంతో ముగిశాయి. ఈ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌గా మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిలిచింది. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ బి.అంజన్ బాబు ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై.ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు క్రీడారంగంలో కూడా రాణించాలని కోరారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, టీవీఎం పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, మాధవరపు నాగేశ్వరరావు, పీడీ ఎల్లారెడ్డి, స్కూల్ డైరెక్టర్ చందు, ఉపాధ్యాయులు నాగూర్ వలి, బూసా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు వడ్డీలకే సరిపోవడం లేదు



మాట్లాడుతున్న శీలం బ్రహ్మారెడ్డి

కల్లూరురూరల్: ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలు వడ్డీలకే సరిపోవటం లేదని కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి ఆరోపించారు. కల్లూరు మండలం బత్తులపల్లిలో ఏర్పాటు చేసిన రైతు సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ రుణాలు వడ్డీలకు సరిపోక.. అసలు అలాగే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వస్తుందని, రాగానే రెండు లక్షల వ్యవసాయ రుణాలు మాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహారెడ్డి, సురేష్‌రెడ్డి, నాగేశ్వరరావు, వెంకటకృష్ణ, కృష్ణారెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

వంటావార్పుతో కార్మికుల నిరసన



మాట్లాడుతున్న సీహెచ్ సీతామాలక్ష్మి

సత్తుపల్లిరూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సత్తుపల్లిలో మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం ఐదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమ్మె శిబిరం వద్ద వంటా చేసుకొని భోజనాలు చేసి నిరసన చేశారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు సందర్శించి సంఘీభావం తెలిపారు. స్కీం వర్కర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సీహెచ్ సీతామాలక్ష్మి, తోట రామాంజనేయులు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకుడు నిమ్మటూరి రామకృష్ణ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సుధాకర్, భీమయ్య, నర్సింహారావు, కాగితం వెంకటేశ్వర్లు, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్తార్, పి.రవి, సీపీఐ మండల కార్యదర్శి టి.యోబు, రామారావు, కర్నాటి బసవయ్య, మధ్యాహ్న భోజన వర్కర్లు కె.వెంకమ్మ, ఎం.లక్ష్మి, జరీనా, పి.సీత, సునీత, శ్యామల, జయమ్మ, రత్నకుమారి, రమణ, నాగమణి, కనకదుర్గ, వెంకటమ్మ పాల్గొన్నారు.

50 రకాల పరీక్షలు చేయించుకోవచ్చు



తల్లాడ: అన్నారుగూడెంలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు

తల్లాడ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 50 రకాల వైద్య పరీక్షలు చేసుకొనే అవకాశం ఉందని తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఆదివారం ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా లేబర్ కార్డు కలిగిన వారికి సీఎస్సీ హెల్త్ కేర్ సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో పలువురికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారెళ్ల మమత, గోవింద్ శ్రీనివాసరావు, సీఎస్సీ హెల్త్ కేర్ సంస్థ ఆర్గనైజర్ ఎర్రంశెట్టి రాంప్రసాద్, ఇస్నేపల్లి పిచ్చయ్య, పావురాల కృష్ణ, గొడ్ల ప్రభాకర్, శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం విజయవంతం..

సత్తుపల్లిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. వరంగల్ శరత్ కంటి వైద్య సిబ్బంది వినయ్, వంశీ ఆధ్వర్యాన కంటి పరీక్షలు నిర్వహించారు. శస్త్ర చికిత్సలకు పలువురిని ఎంపిక చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సత్తుపల్లి యూనిట్ ఉపాధ్యక్షుడిగా బూరుగు దాసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్, వి.చెంచిరెడ్డి, రామిశెట్టి సుబ్బారావు, బాబు, జి.కృష్ణయ్య, సాంబశివరెడ్డి, మధుసూదన్‌రాజు, ప్రకాశరావు పాల్గొన్నారు.



సత్తుపల్లిటౌన్: కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కారేపల్లి: ద్విచక్రవాహనం అదుపుతప్పటంతో ఒకిరికి తీవ్ర గాయాలు అయిన ఘటన మండలంలోని భీక్యాతండా గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పోలంపల్లి గ్రామానికి చెందిన మోతిలాల్ తన ద్విచక్రవాహనంపై సూర్యతండా గ్రామానికి వెళ్లి కారేపల్లి వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో భీక్యాతండా తిరుపతమ్మ తల్లి దేవాలయం వద్ద ఉన్న మూలమలుపు వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడిపోయాడు. దీంతో మోతిలాల్‌కు తీవ్ర గాయాలు కావటంతో.. స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, ఖమ్మం ఆస్పత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న పంబి సాంబశివరావు

ఎర్రుపాలెం: మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అయ్యవారిగూడెం గ్రామ బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శిగా అమర్లపూడి డేవిడ్‌ను నియమించడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పార్టీ నాయకులతో సాంబశివరావు మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నాయకత్వంలో, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ కృషితో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని, ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ ప్రధాన కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, రేమిడిచర్ల గ్రామ సర్పంచ్ చెన్నంరాజు పురుషోత్తంరాజు, అయ్యవారిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు వెదురు రామిరెడ్డి, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాలసాని వెంకటనారాయణ, నాయకులు కొండెపాటి సాంబశివరావు, బుడిగెల్లి ప్రకాష్, శీలం జనార్దన్‌రెడ్డి, జె.రాజు, మొండ్రు రవికుమార్, కరుణాకర్ తదితరులు ఉన్నారు.